దేవీ నవరాత్రోత్సవాలు ప్రారంభం


మడికొండలోని మహంకాళి ఆలయంలో..


కాజీపేటలో దుర్గామాత


కుమారి అలంకరణలో..


కాజీపేట అర్బన్: పూజ చేస్తున్న పూజారి శ్రీనివాసశర్మ, భక్తులు

కాజీపేట: కాజీపేట భ్రమరాంబిక మల్లికార్జున స్వామి, శ్వేతార్క మూలగణపతి, పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవ వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను ఆలయ ప్రధాన పూజారులు ఐనవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ, రాధాకృష్ణ శర్మ లాంఛనంగా ప్రారంభించారు. కనకదుర్గమాతగా అలంకరణలో ఉన్న అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించి పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. నవరాత్రుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉత్సవాల నిర్వాహక కమిటీ సభ్యులు భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. పండితులు రాపాక శ్రీనివాస్ శర్మ, మిట్టపల్లి రవీందర్, కృష్ణమోహన్, నాగవెల్లి శ్రీధర్, రంజిత్‌కుమార్, హరినాథ్, లక్ష్మణ్ కోల్హారియా, దీపక్ కొల్హారియా, రౌతు కమల్‌కుమార్, భరత్, అశోక్, గణేష్‌సింగ్ పాల్గొన్నారు.

మడికొండలో..

మడికొండ: మడికొండ, రాంపూర్, ఉనికిచర్ల గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మడికొండ చౌరస్తాలో, మహంకాళి ఆలయంలో, వేణుగోపాల స్వామి ఆలయంలో అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య పంచామృత అభిషేకం, నవగ్రహ పూజ, అష్ట దిక్పాలకుల పూజను వైభవంగా నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమంలో మంత్రవాది వెంకటప్రసాద్, రాగిచేడు అభిలాష్‌శర్మ, యూత్ సభ్యులు మద్దెల కుమార్, చెన్నమల్ల భాస్కర్, సాంబరాజు, నరేష్, దువ్వ సందీప్, వినయ్, సాయి, బుర్ర రాజ్‌కుమార్, బిన్ని, రమేష్ పాల్గొన్నారు.

కడిపికొండలో..

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో 12వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ పూజారి జాగర్లపూడి శ్రీనివాసశర్మ కలశ స్థాపనతో ఆదివారం ప్రారంభించారు. ఈనెల 17న గుమ్మడి కాయల పూజ, 18న శాకాంబరి అలంకరణ, 19న చండీహోమం, అన్నదానం, 20వ తేదీన కుంకుమ పూజ నిర్వహించనున్నట్లు పూజారి వివరించారు.

రాజరాజేశ్వరి ఆలయంలో..

హన్మకొండ కల్చరల్: వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరిదేవి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా అర్చకుడు ఎల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని కుమారిగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 16న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. ఎన్జీఓస్ కాలనీ, టీవీ టవర్, శ్యామల గార్డెన్, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు ఉద్యమ ఆకాంక్షల సదస్సు

హన్మకొండ: ఉద్యమ ఆకాంక్షల సదస్సును ఈనెల 16న నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల వేదిక కోఆర్డినేటర్ సాయిని నరేందర్ తెలిపారు. హనుమకొండలోని ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఉదయం 10గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడం లేదని తెలిపారు. ఉద్యమ ఆకాంక్షల అమలు కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సదస్సులో చర్చించనున్నట్లు వివరించారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పీఈటీ నారాయణ

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీఈటీ గోగు నారాయణ.. ఆల్ ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 16నుంచి న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు అంపైర్‌గా వ్యవహరించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్టీఏ జంక్షన్‌లో తనిఖీలు



మామునూరు: నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై ఆర్టీఏ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు వద్ద అధికారులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నుంచి హనుమకొండ వైపు వస్తున్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ వాహనాన్ని అధికారులు నిలిపివేసి తనిఖీ చేశారు.

మతతత్వ పార్టీలను ఓడించాలి


సీపీఐ (ఎంఎల్) అభ్యర్థులు

హసన్‌పర్తి: దేశ ప్రగతికి అత్యంత ప్రమాదకరంగా మారిన మతతత్వ రాజకీయ పార్టీలను ఓడించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండలం చింతగట్టు క్యాంప్ సమీపంలో పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలో బీజేపీ పాలకులు దేశాన్ని తిరోగమనం వైపునకు తీసుకెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. మామిండ్ల రమేష్ (పాలకుర్తి), సుదర్శన్ (వరంగల్ పశ్చిమ), గోల్కొండ కుమార్ (వర్ధన్నపేట), మారపెల్లి మల్లేష్ (భూపాలపల్లి), నూనావత్ వీరు (వైరా) నుంచి పోటీ చేస్తారని వెల్లడించారు.

చిన్నారులకు చిత్రలేఖన పోటీలు

హన్మకొండ: సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో చిన్నారులకు చిత్రలేఖన పోటీలను ఆదివారం నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి – బతుకమ్మ విశిష్టత అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుతులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ చిన్నారుల్లో అంతర్లీనమైన కళలను ప్రోత్సహించడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తుచేశారు. పోటీలను నిర్వహించిన అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజులను అభినందించారు. పోలీస్ అధికారులు విజయ్‌కుమార్, రామారావు, అకాడమీ బాధ్యులు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు సతీష్, రవీందర్ పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికార సభకు తరలిన కార్యకర్తలు



కాజీపేట: హైదరాబాద్‌లోని బీసీ రాజ్యాధికార సభకు కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. ఈమేరకు కాజీపేట చౌరస్తాలో ర్యాలీని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ జెండాను ఊపి ప్రారంభించారు. రాష్ట్ర కమిటీ బాధ్యులు మేకల కేదారి యాదవ్ ఆధ్వర్యంలో 10 ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్‌కు కార్యకర్తలు తరలి వెళ్లారు. జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ విజయవంతం కావాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. బుట్టి శ్యాం, పాక శ్రీనివాస్, సుధాకర్ పటేల్, సరస్వతి, అనూష, విజయ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడేవారినే ఎన్నుకుందాం


కాళోజీ విగ్రహం వద్ద అసోసియేషన్ బాధ్యులు

విద్యారణ్యపురి: ప్రజాస్వామ్యాన్ని కాపాడే పాలకునే ఎన్నికల్లో ఎన్నుకుందామని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి అన్నారు. ఓటుహక్కు ప్రాధాన్యంపై ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈమేరకు పబ్లిక్ గార్డెన్ నుంచి అంబేడ్కర్ జంక్షన్ మీదుగా కాళోజీ జంక్షన్ వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా ఎన్నికల నోడల్ అధికారి హరిప్రసాద్ మాట్లాడుతూ ఓటర్లు తప్పనిసరిగా తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ డీఎఫ్‌ఓ పురుషోత్తం మాట్లాడుతూ 18ఏళ్లు దాటిన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ అనంత్‌వేణు, బాధ్యులు సత్యనారాయణ, రాములు, సురేందర్, నర్సయ్య, శేఖర్‌గౌడ్, శంకర్, రాజమౌళి, ప్రకాశ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంజీఎంలో రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న సంస్థ సభ్యులు

ఎంజీఎం: దేశాయిపేటకు చెందిన సేవా వెల్ఫేర్ సొసైటీ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఎంజీఎం ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 31మంది రక్తదానం చేశారు. అలాగే, కాలేయ వ్యాధితో బాధపడుతూ కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేసుకుంటున్న రామ్‌నాథ్‌పూర్‌కు చెందిన చిన్నారి నిహాల్‌కు సంస్థ నుంచి రూ.41 వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్నప్రణయ్ తెలిపారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆశాదేవి, సంస్థ సభ్యులు సుగుణాకర్, సురేందర్ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ఉత్తర్వులను గౌరవించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జబ్బార్

ఖిలా వరంగల్: వక్ఫ్ బోర్డు జారీ చేసిన ఉత్తర్వులను ప్రతిఒక్కరూ గౌరవించాలని, ఎవరికి వారే అధ్యక్షులను ప్రకటించుకోవడం సరికాదని ఈద్గా, జానుల్లా షాహిద్ ఖబ్రస్థాన్ అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్, ప్రధాన కార్యదర్శి ఎండీ.చాంద్‌పాషా అన్నారు. వరంగల్ ఎస్ఆర్ఆర్‌తోటలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వరంగల్ ఫోర్ట్ రోడ్డు జానుల్లా షాహిద్ ఖబ్రస్థాన్, ఈద్గాకు కమిటీని నియమిస్తూ ఈఏడాది మే 8న వక్ఫ్‌బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు గుర్తు చేశారు. అయితే, పబ్బం గడుపుకోనేందుకు తమకు తామే కమిటీలు వేసుకొని తోటి ముస్లింలను అయోమయానికి గురిచేయొద్దని సూచించారు. సమావేశంలో హుస్సేన్ అలీబేగ్, మాషుక్ అలీ, ఎండీ.జానీ, దస్తగిరి, వాహిద్, జాకీర్ పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న నాయకులు

మడికొండ: వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో పార్టీ నాయకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 64వ డివిజన్ అధ్యక్షుడు, దర్గా సొసైటీ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్ ఆధ్వర్యంలో అర్చకుడు అభిలాష్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వెన్నమల్ల రమేష్, మెట్టుగుట్ట మాజీ చైర్మన్ అల్లం శ్రీనివాస్, పెట్టం సాంబయ్య, గాండ్ల భిక్షపతి, ధర్మకర్తలు ఓర్సు రాజు, కుమార్, కార్యకర్తలు ఆనందం, పుష్ప, పసుల కిషన్, రమేష్, జేమ్స్, రాజ్‌కుమార్, నితిన్, కిరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఇతిహాసాలతోనే దేశ ఔన్నత్యం


బహుమతులు అందజేస్తున్న ట్రస్టీలు

వరంగల్: ఆధునిక ప్రపంచంలో భారతదేశం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందడానికి సనాతన సంప్రదాయ ఆచరణతో పాటు మహర్షుల గ్రంథాలు, భగవద్గీత, పురాతన ఇతిహాసాలు ఎంతగానో దోహదపడుతాయని శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ అన్నారు. ఆరెపల్లి సమీపంలోని సప్త గురుధామంలో ఆదివారం భగవద్గీత శ్లోక పఠన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం, ఆరెపల్లి నుంచి వచ్చిన సుమారు 40మంది నిరుపేదలకు బ్లాంకెట్లు, చీరలు అందజేశారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పెద్ది ప్రభాకర్ వ్యవహరించగా ట్రస్టీలు సాయినారాయణ, సోమరామయ్య, వెంకటరమణ, గందె ఉమాశంకర్, అహ్మద్, భ్రమరాంబ, ప్రియాంక పాల్గొన్నారు.

ఆభరణాల్లో కాకతీయుల కళా వైభవం


ఆభరణాలను ఆవిష్కరిస్తున్న వినియోగదారులు

హన్మకొండ: హనుమకొండ అంబేడ్కర్ కూడలిలోని 'తనిష్క్' స్టోర్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కాకతీయుల కళా రూపాలతో తయారు చేసిన ఆభరణాలను వినియోగదారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినియోగదారులు మాట్లాడుతూ బంగారు ఆభరణాల చరిత్రలో తెలంగాణ విశిష్టత, కళలను ప్రతిబింబించే కాకతీయ కలెక్షన్స్ బాగున్నాయని కితాబిచ్చారు. తనిష్క్ ఫ్రాంఛైజీ మేనేజింగ్ పార్టనర్ పులుమాటి యశోద నారాయణ మాట్లాడుతూ అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులతో తయారు చేయించిన ఈ ఆభరణాలు మహిళల అందం, గౌరవాన్ని మరింత ద్విగుణీకృతం చేస్తాయని చెప్పారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా కాకతీయుల కళా వైభవం ఉట్టిపడే కళాకృతులతో తయారు చేసిన బంగారు ఆభరణాలు వినియోగదారుల ముంగిటకు తీసుకువచ్చినట్లు వివరించారు. బంగారు ఆభరణాలపై 25 శాతం వరకు, వజ్రాభరణాలపై 20 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నట్లు యశోద నారాయణ ప్రకటించారు.

చర్మ సౌందర్యంలో సాంకేతిక సేవలు


సెంటర్‌ను ప్రారంభిస్తున్న సుందర్‌రాజ్ యాదవ్


హన్మకొండ: చర్మ సౌందర్యానికి అత్యాధునిక సాంకేతిక సేవలు అందుబాటులోకి వచ్చాయని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. హనుమకొండ సుబేదారిలోని షైన్ క్లినిక్ ఫేస్ ఎయిర్ లేజర్ సెంటర్‌ను భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. కాస్మోటిక్ సర్జన్ డాక్టర్ వేణు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా దంత సమస్యలు అధికంగా ఉండడం వాటిని నివారించే ప్రక్రియలో తమ క్లినిక్‌లో అన్ని రకాల వైద్య సదుపాయాలతో చికిత్స చేస్తున్నట్లు వివరించారు. అతి తక్కువ ఖర్చుతో కూడిన అన్నిరకాల చికిత్సలు నిష్ణాతులైన వైద్యులతో సేవలందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ నీతూ సాగర్, డాక్టర్ ప్రతిభ, బొంగు రాజు పాల్గొన్నారు.

కేయూ జేఏసీ నాయకులపై దాడి హేయం


మాట్లాడుతున్న తిరుపతి యాదవ్

కేయూ క్యాంపస్: ప్రవళిక అంతిమ యాత్రలో పాల్గొన్న కేయూ విద్యార్థి జేఏసీ నాయకులపై దాడి చేయటం హేయమైన చర్య అని కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్ అన్నారు. కేయూలోని దూరవిద్య కేంద్రం ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ లీకేజీ, గ్రూప్ –1 రద్దు, గ్రూప్ –2 పరీక్ష వాయిదా వలన నిరాశకులోనై ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థి ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కేయూ విద్యార్థి జేఏసీ నాయకులపై బీఆర్‌ఎస్ నాయకులు దాడి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో కేయూ జేఏసీ నాయకులు డాక్టర్ వలీఉల్లాఖాద్రీ, మేడ రంజిత్, విజయ్‌కన్నా, మొగిలి వెంకటరెడ్డి, నాగరాజు, బొట్ల మనోహర్, బందిగ రాకేష్, జగన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై యుద్ధాన్ని ఆపివేయాలి


కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న సభ్యులు

మడికొండ: పాలస్తీనాపై యుద్ధాన్ని ఇజ్రాయిల్ వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. భారతీయ మహిళా సమైక్య పిలుపు మేరకు మడికొండ శివారులోని రాజన్నబండ వద్ద భారతీయ మహిళా సమైక్య కాజీపేట మండల సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాసమల్ల దీన మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణను వెంటనే ఆపాలని సూచించారు. ఈ సందర్భంగా కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి బండ్లోజు శోభ, సక్కుబాయి, సంధ్య, రాధమ్మ పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జీవితం ఆదర్శం


నివాళులర్పిస్తున్న న్యూస్ పేపర్ ఏజెంట్లు

కాజీపేట అర్బన్: పేపర్ బాయ్ నుంచి దేశ రాష్ట్రపతిగా ఎదిగిన అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుదామని న్యూస్ పేపర్ ఏజెంట్స్ పరపతి పరస్పర సహాయక సహకార సంఘం సభ్యులు తెలిపారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని, ఆల్ ఇండియా న్యూస్ పేపర్స్ వెండర్స్ డేలో భాగంగా హనుమకొండలో కలాం చిత్రపటానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి ఆదివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వుప్పు రాజేందర్, ఉపాధ్యక్షులు గూడురు వేణుప్రసాద్, బోడ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుడికాల ప్రసాద్, కోశాధికారి యాపశెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కలాం ఆశయాలను కొనసాగించాలి

హన్మకొండ: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగించాలని బీఆర్‌ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. హనుమకొండ హనుమాన్‌నగర్ –1లో అబ్దుల్ కలాం జయంతిని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి నాయకులు, కాలనీవాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, కుమార్ రెడ్డి, సిరిమల్లె ప్రవీణ్, చిర్ర శ్రవణ్, రాజ్‌కుమార్, రవికిరణ్, సుమన్, వెంకటేష్, అరవింద్, సోమయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టో విడుదలపై హర్షం


కాశిబుగ్గ: స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు


కాజీపేట చౌరస్తాలో విజయ్‌భాస్కర్..

ఖిలా వరంగల్: సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టో సందర్భంగా నగరంలోని పలు డివిజన్లలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. 37, 38, 39, 33, 34వ డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ, దిడ్డి కుమారస్వామి, సిద్ధం రాజు, పీపీసీఎస్ అధ్యక్షుడు కేడల జనార్దన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుధాకర్, బోగి సురేష్, బైరబోయిన దామోదర్ యాదవ్ పాల్గొన్నారు.

కాశిబుగ్గ చౌరస్తాలో..

కాశిబుగ్గ: బీఆర్‌ఎస్ మేనిఫెస్టో విడుదల సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు కాశిబుగ్గ చౌరస్తాలో ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, ఈటల ఉమా మహేందర్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట చౌరస్తాలో..

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్, నాయకులు సుంచు అశోక్, నయీం జుబేర్, రంజిత్‌కుమార్, మర్యాల కృష్ణ, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

వినయ్‌భాస్కర్‌కు బీఫాంపై సంబరాలు


సంబరాలు జరుపుకుంటున్న నాయకులు

హన్మకొండ: సీఎం కేసీఆర్ చేతుల మీదుగా చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ బీఫాం అందుకున్న సందర్భంగా హనుమకొండ చౌరస్తాలో పార్టీ నాయకులు ఆదివారం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అజీజ్ ఖాన్, కుడా మాజీ చైర్మన్ యాదవరెడ్డి, కార్పొరేటర్లు, చెన్నం మధు, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, ఉడుతుల సారంగపాణి, బీఆర్‌ఎస్ 4, 5, 10వ డివిజన్ల అధ్యక్షులు డాక్టర్ కంజర్ల మనోజ్, బొల్లెపెల్లి పున్నంచందర్, మహ్మద్ ఖలీల్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయ సాధనకు పోరాటం


సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప్

వరంగల్ చౌరస్తా: ఓటర్లను ప్రలోభ పెట్టకుండా, సామాజిక న్యాయ సాధనకు, నీతి నిజాయితీతో సమగ్ర అభివృద్ధికి పాటుపడే ఏకైక పార్టీ ఎంసీపీఐ(యూ) మాత్రమేనని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జికి సమీపంలోని ఓంకార్ భవన్‌లో నాయకుడు పరిమళ గోవర్ధన్ రాజు అధ్యక్షతన వరంగల్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. పార్టీ నగర కార్యదర్శి, తూర్పు అభ్యర్థి సుంచు జగదీశ్వర్, నాయకులు మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, ప్రేమలత, అనూష, సుధీర్, రాయినేని ఐలయ్య, సూరయ్య, నలివెల రవి, శరత్ బాబు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ప్రవళికకు కొవ్వొత్తులతో నివాళి

కేయూ క్యాంపస్: ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేత గురుక జగన్‌వేణు అన్నారు. ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీలో కొవ్వొత్తుల శనివారం రాత్రి ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. గ్రూప్ –2 పరీక్ష వాయిదా పడటంతోనే మనస్తాపానికి గురై ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని విమర్శించారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు శివ, హాతిరాం, సంగీత, కృష్ణ, శ్రావణి, అజిత్, గణేష్, రవీందర్, ప్రేమ్‌కుమార్, మంజునాథ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు మేయర్‌కు ఆహ్వానం

కాశిబుగ్గ: కాశిబుగ్గ దసరా ఉత్సవాల్లో పాల్గొనాలని వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ మేయర్ గుండు సుధారాణిని దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో సభ్యులు ఆహ్వానించారు. ఈమేరకు మేయర్‌ను ఆదివారం కలిసి బతుకమ్మ, దసరా పండుగకు కావాల్సిన ఏర్పాట్లు చేయించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత, దసరా ఉత్సవ సమితి కన్వీనర్ మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, బాంబుల కుమార్, ఆర్టీఏ సభ్యులు గోరంటల మనోహర్, గుత్తికొండ నవీన్, ఓంప్రకాశ్ కొలారియా, దుబ్బ శ్రీనివాస్, మార్టిన్ లూథర్, వేముల నాగరాజు, సిద్దోజు శ్రీనివాస్, గణిపాక సుధాకర్, మార్త ఆంజనేయులు, కోట సతీష్, వలపదాసు గోపి, రామ యాదగిరి, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

హసన్‌పర్తి: పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండలం భీమారానికి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మాజీ కార్యదర్శి బూర సారంగపాణి, డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు మార్క్ రాజు, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, నాయకులు సంగాల చిట్టి, వీనస్, రాకేష్, నవీన్, సుమన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మార్చిలో బొడ్రాయి ప్రతిష్ఠాపన

ఖిలా వరంగల్: వచ్చే ఏడాది మార్చిలో ఫోర్ట్‌రోడ్డు ఏకశిల నగర్‌లో గ్రామ దేవత బొడ్రాయిని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించనున్నట్లు మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, బత్తుల కిషన్, తంగెళ్ల సోమయ్య, దేవేందర్, వీరన్న తెలిపారు. వరంగల్ 39వ డివిజన్ ఫోర్ట్ రోడ్డు ఏకశిల పరపతి సంఘం భవనంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దసరా, దీపావళితోపాటు అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున వచ్చే ఏడాది అందరి ఆమోదయోగ్యమైన తేదీని ప్రకటించి వైభవంగా బొడ్రాయిని ప్రతిష్ఠించనున్నట్లు వివరించారు. సమావేశంలో కొత్త కిరణ్, రాజు, పోశాల శ్రీను, ఎస్.వెంకన్న, రవి, నారోజు రమేష్, రాజు, ఎనబోతుల విజయ్, వేణు, నరేష్, తాడెం కుమారస్వామి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కాజీపేట రూరల్: బీఆర్‌ఎస్ డోర్ పోస్టర్లను కాజీపేట 47వ డివిజన్ డీజిల్ కాలనీ చౌరస్తాలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ పేదల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాయకుడు పసునూరి మనోహర్, మర్యాల కృష్ణ, శిరుమల్ల దశరథం, భద్రయ్య, సమ్మయ్య, శ్రీకాంత్, దువ్వ నరేష్, మంద రాజ్‌కుమార్, శ్రీనివాస్, సాదిక్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ మేయర్ జన్మదిన వేడుకలు

హన్మకొండ: వరంగల్ నగర మాజీ డిప్యూటీ మేయర్ కాజా సిరాజుద్దీన్ జన్మదిన వేడుకలు 9వ డివిజన్ పరిధిలోని కాకతీయకాలనీ ఫేజ్ –2లోని ఆయన నివాసంలో కార్యకర్తల నడుమ ఆదివారం జరిగాయి. కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, 4వ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కంజర్ల మనోజ్, మహ్మద్ ఆదిల్, కోమాకుల ప్రశాంత్, మాడిశెట్టి వరుణ్, బొద్దిరెడ్డి రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.